# విప్లవోద్యమ బాటన స్వాతంత్ర్య సాధన

గ్రూప్స్ ప్రత్యేకం
చరిత్ర

**విప్లవోద్యమం**

**మొదటి దశ 1897–1915**

- మితవాదుల రాజ్యాంగబద్ధ పోరాటాల పట్ల విసిగి అతివాదుల ఆలోచనలకు ఆకర్షితులై కొందరు యువకులు స్వాతంత్ర్య సాధనకు విప్లవోద్యమాన్ని బాటగా ఎంచుకున్నారు. దీనికి ఐరిష్ ఉగ్రవాదులు, రష్యన్ శూన్యవాదులు ఆదర్శమయ్యారు. వీరికి తిలక్ 'బిచ్చమెత్తడం కాదు శివమెత్తాలి' అనే నినాదం కూడా వాళ్లను ఆకర్షించింది. ఈ విప్లవోద్యమాలు ప్రధానంగా మహారాష్ట్ర, బెంగాల్, పంజాబ్‌లో, కేంద్రీకృతమైనవి.

**విప్లవోద్యమాల కార్యక్రమాలు**

- రహస్య సంఘాలను స్థాపించడం, కరువు అంటువ్యాధుల సమయాల్లో సామాజిక సేవ చేయడం, విదేశీ వస్తువుల బహిష్కరణ, స్వదేశీ అభిమానాన్ని ప్రచారం చేయడం, నిరంకుశంగా వ్యవహరించే అధికారులను హతమార్చడం, స్వదేశీ దోపిడీల పేరిట దోపిడీలు చేసి ఆయుధ సమీకరణ చేయడం.

**పూనా హత్యలు**

- 1897లో పూనా ప్లేగు వ్యాధి సందర్భంగా నికృష్టంగా వ్యవహరించిన పూనా కమిషనర్ అయిన రాండ్, లెఫ్టినెంట్‌ను చాపేకర్ సోదరులు(దామోదర్, బాలకృష్ణ) హతమార్చారు. వీరికి మరణ శిక్ష విధించారు.

**నాసిక్ కుట్ర కేసు**

- 1904 ప్రాంతంలో మహారాష్ట్రలో అభినవ భారత్ అనే విప్లవ సంస్థ స్థాపితమైంది. దీని సారథుల్లో దామోదర్ సావర్కర్, గణేష్ సావర్కర్ ముఖ్యులు.
- అభినవ భారత్ సభ్యుడైన అనంత లక్ష్మణ్ కన్హేర్ నాసిక్ జిల్లా జడ్జి జాక్సన్‌ను కాల్చి చంపాడు. ఇది నాసిక్ కుట్ర కేసుగా ప్రసిద్ధి.
- ఈ కేసులో 27 మందికి శిక్షలు పడ్డాయి. వారిలో దామోదర్ సావర్కర్‌కు యావజ్జీవ కారాగార శిక్ష విధించి అండమాన్ జైలుకు పంపించారు.

**ఢిల్లీ కుట్ర కేసు**

- 1912లో నూతన రాజధాని ఢిల్లీలోకి అధికార ప్రవేశం చేసే సందర్భంలో ఏనుగుపై ఊరేగుతున్న నాటి వైస్రాయ్ లార్డ్ 2వ హార్డింజ్‌పై (1911, డిసెంబర్ 23) రాస్ బిహారీ ఘోష్, సచిన్ సన్యాల్‌లు బాంబు విసిరారు. హార్డింజ్‌కు గాయాలయ్యాయి. సచిన్‌కు అండమాన్ శిక్ష పడింది.
- రాస్ బిహారీ ఘోష్ జపాన్ పారిపోయి రెండో ప్రపంచ యుద్ధ సమయంలో ఇండియన్ ఇండిపెండెన్స్ లీగ్‌ను స్థాపించి చివరికి ఇండియన్ నేషనల్ ఆర్మీలో విలీనం చేశాడు.

**అలీపూర్ కుట్ర కేసు**

- బెంగాల్‌లోని అలీపూర్‌లో తూటాలు, బాంబులు తీవ్రవాద సాహిత్యం దొరకడంతో యుగాంతర్ గ్రూపునకు చెందిన 34 మందిని అరెస్ట్ చేశారు. దీనిలో భరీంద్రకుమార్ ఘోష్‌కు ద్వీపాంతరవాస శిక్ష పడగా అతని సోదరుడు అరవింద ఘోష్ నిర్దోషిగా బయటపడ్డాడు. ఇదే అలీపూర్ బాంబు కేసుగా ప్రసిద్ధి.
- అలీపూర్ కుట్ర కేసులో అరవింద్ ఘోష్ తరపున వాదించిన న్యాయవాది చిత్తరంజన్ దాస్.

**యాషే హత్య**

- మద్రాసు రాష్ట్రంలో నీలకంఠ బ్రహ్మచారి, వాంచి అయ్యర్‌లు భారత్ మాతా అసోసియేషన్ అనే సంస్థను స్థాపించారు.
- అయ్యర్ తిరునల్వేలి జిల్లా జడ్జి యాషేని హత్య చేశాడు. తర్వాత ఆత్మహత్య చేసుకున్నాడు.

**బెంగాల్‌లో విప్లవోద్యమం**

- బంకించంద్ర ఛటర్జీ, స్వామి వివేకానంద, అరవింద ఘోష్ నుంచి ఈ విప్లవోద్యమం స్ఫూర్తి పొందింది.

**అనుశీలన్ సమితి (కలకత్తా)**

- కలకత్తాలో 1902లో అనుశీలన్ సమితి స్థాపితమైంది. ప్రారంభకుల్లో భరీంద్రకుమార్ ఘోష్, జతీంద్రనాథ్ బెనర్జీ, ప్రమోద్ మిట్టల్‌లు ప్రముఖులు.
- దీన్ని ప్రోత్సహించిన వారిలో అరవింద ఘోష్, మార్గరెట్ ఎలిజబెత్ నోబుల్ ఉన్నారు.

**అనుశీలన్ సమితి (ఢక్కా)**

- ఢక్కాలో మరో అనుశీలన్ సమితి స్థాపితమైంది. దీని స్థాపకుడు పులిన్ బిహారీదాస్.

**ఆత్మోన్నతి సమితి**

- బిపిన్ బిహారీ గంగులీ ఆత్మోన్నతి సమితి అనే మరో విప్లవ సంస్థను స్థాపించాడు.
- బెంగాల్ విభజన బెంగాల్‌లో విప్లవోద్యమాన్ని తీవ్రతరం చేసింది.
- సంధ్య, వందేమాతరం, యుగాంతర్ వంటి పత్రికలు ప్రచురించబడ్డాయి. వీటిల్లో బరీంద్ర కుమార్ సారథ్యంలోని యుగాంతర్ అన్ని విభాగాల్లోకి విప్లవోద్యమాన్ని తీసుకెళ్లింది.

**పుల్లర్ హత్యాయత్నం**

- ఈ సందర్భంలోనే 1906లో తూర్పు బెంగాల్ ఉప గవర్నర్ పుల్లర్‌పై బరీంద్ర కుమార్ ఘోష్, భూపేంద్రనాథ్ దత్‌లు విఫల హత్యాయత్నం చేశారు.

**కింగ్స్ ఫోర్డ్ హత్యాయత్నం**

- 1908లో ప్రజా వ్యతిరేకి అయిన ముజఫర్ పూర్ (బీహార్) జడ్జి కింగ్స్ ఫోర్డ్‌పై ఖుదీరాం బోస్, ప్రఫుల్ల చాకీలు అతను ప్రయాణిస్తున్న వాహనంపై బాంబులు వేయగా కెన్నడీ మరణించాడు.
- ప్రఫుల్ల చాకీ ఆత్మహత్య చేసుకున్నాడు. ఖుదీరాంకు మరణ శిక్ష పడింది.

**టైగర్ జతిన్**

- 1915, సెప్టెంబర్ 9న బాలాసోర్ (ఒరిస్సా)లో విప్లవకారుడు జతీంద్రనాథ్ ముఖర్జీని పోలీసులు పెద్ద సంఖ్యలో ముట్టడించినప్పుడు విరోచితంగా పోరాడి మరణించాడు. ఈయన బాఘా జతిన్ (టైగర్ జతిన్)గా ప్రసిద్ధుడు.

**భారత్ మాతా సొసైటీ**

- పంజాబ్‌లో 1904లో జె.ఎం.ఛటర్జీ భారత్ మాతా సొసైటీ అనే విప్లవ సంస్థను స్థాపించాడు. దీనిలో లాలా హరదయాల్, అజిత్‌సింగ్, సూఫీ అంబా ప్రసాద్‌లు సభ్యులయ్యారు.

**విదేశాల్లో విప్లవోద్యమం**

**శ్యామ్‌జీ కృష్ణవర్మ**

- అమెరికా, ఇంగ్లండ్ వంటి విదేశాల్లో కూడా భారత విప్లవ కార్యకలాపాలు కొనసాగాయి. వారిలో శ్యామ్‌జీ కృష్ణవర్మ ప్రముఖుడు.
- శ్యామ్‌జీ కృష్ణవర్మ 1897లో లండన్‌లో ఇండియాకు హోమ్‌రూల్ తెచ్చే ఉద్దేశంతో ఇండియా హోమ్‌రూల్ సొసైటీని స్థాపించాడు.
- దీనికోసం ఆయన లండన్‌లో ప్రారంభించిన పత్రిక ఇండియన్ సోషియాలజిస్ట్. లండన్‌లో ఇండియా హౌస్‌ను కూడా స్థాపించాడు.
- బ్రిటిష్ ప్రభుత్వం ఈయన కార్యక్రమాలను వ్యతిరేకించడంతో ఆయన పారిస్ చేరుకున్నాడు. ఫలితంగా లండన్‌లో విప్లవోద్యమ బాధ్యతలు వి.డి.సావర్కర్ (మహారాష్ట్రవాసి) మదన్‌లాల్ డింగ్రాలు స్వీకరించారు.

**మదన్‌లాల్ డింగ్రా**

- ఈ దశలోనే 1909లో లండన్‌లోని ఇండియా ఆఫీసు అధికారి అయిన కర్జన్ విల్లీని మదన్‌లాల్ డింగ్రా కాల్చి చంపాడు. అక్కడే ఉరి తీయబడ్డాడు.

**మేడం కామా**

- శ్యామ్‌జీ కృష్ణవర్మ అనుచరుల్లో ముఖ్యురాలు మేడం బికాజీ రుస్తుం కామా.
- ఈమె పార్శీ కుటుంబంలో జన్మించి సోషలిస్ట్ సిద్ధాంతాలకు ఆకర్షితురాలైంది.
- 1902లో దేశం విడిచి యూరప్, అమెరికాలో జీవనం కొనసాగించింది.
- ఈమె ఇంగ్లండ్‌లోని భారతీయ యువకులతో స్థాపించిన సంస్థ పారిస్ ఇండియా సొసైటీ సర్దార్ సింగ్ రాణాతో పాటు దీర్ఘకాలం పారిస్‌లో ఉంది.
- 1907లో జర్మనీలోని స్టట్‌గట్‌లో జరిగిన ప్రపంచ సోషలిస్ట్ సమావేశానికి రాణాతో సహ హాజరై భారతదేశంలో బ్రిటిష్ దుష్టపరిపాలన మీద ఆవేశపూరితమైన ఉపన్యాసం చేసి సమావేశపు చివర ఆకుపచ్చ, పసుపు, ఎరుపు రంగుల పతాకాన్ని భారత జాతీయ పతాకంగా ఎగురవేసింది.

**గదర్ ఉద్యమం**

- పంజాబ్ విప్లవకారులతో అమెరికా, శాన్‌ఫ్రాన్సిస్కో కేంద్రంగా సాగిన ఉద్యమమే గదర్ ఉద్యమం. గదర్ అంటే తిరుగుబాటు.
- 1913లో సోహన్ సింగ్ భక్నా హింద్ అసోసియేషన్ ఆఫ్ అమెరికాను స్థాపించాడు. ఈ సంస్థ తలపెట్టిన వార పత్రిక పేరు గదర్ లేదా హిందుస్థాన్ గదర్.
- 1857 తిరుగుబాటు స్మృతిగా ఈ పత్రిక ఇంగ్లిష్, ఉర్దూ, మరాఠీ, గురుముఖి భాషల్లో వెలువడిన రహస్య పత్రిక విప్లవ భావాలను దేశ విదేశాల్లో విస్తృతం చేసింది.
- ఈ పత్రిక పేరుతోనే గదర్ పార్టీ ఏర్పడింది. దీని మార్గదర్శకుడు లాలా హరదయాల్.
- ఇది శాన్‌ఫ్రాన్సిస్కోలో యుగంతర్ ఆశ్రమం కేంద్రంగా తన కార్యకలాపాలను సాగించింది.
- గదర్ పార్టీ ప్రముఖులు లాలా హరదయాల్, భాయ్ పరమానంద్ రామచంద్ర, గదర్ పార్టీ సభ్యుల్లో ఆంధ్రుడైన దర్శి చెంచయ్య కూడా ఉన్నాడు.
- ఈ దశలోనే రాజమహేంద్ర ప్రతాప్, బర్కత్ ఉల్లా జర్మనీ, రష్యాల సహకారంతో కాబూల్‌లో ప్రొవిజనల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను స్థాపించారు.

**విప్లవోద్యమం రెండో దశ (1922–33)**

- 1922లో సహాయ నిరాకరణోద్యమం నిలిచిపోవడం, గాంధీ అహింసాయుత పద్ధతులు యువతరంలో కొందరికి నచ్చకపోవడం మొదలైన కారణాల వల్ల విప్లవోద్యమంలో రెండో దశ ప్రారంభమైంది.

**హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్**



- 1924లో కాన్పూర్‌లో సచిన్ సన్యాల్, జోగేష్ చంద్ర ఛటర్జీ, రామ్‌ప్రసాద్ బిస్మిల్, చంద్రశేఖర్ ఆజాద్‌తో హిందుస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్ స్థాపితమైంది.
- ఈ సంస్థ సభ్యులు లక్నో–సహారన్‌పూర్ మార్గంలో కాకోరి వద్ద నడుస్తున్న రైలు నుంచి రైల్వే పెట్టె డబ్బును కొల్లగొట్టారు. ఈ సందర్భంగా 29 మంది అరెస్ట్ అయ్యారు. ఇది కాకోరి కుట్ర కేసుగా ప్రసిద్ధి చెందింది.
- దీనితో సంబంధం ఉన్న రామ్‌ప్రసాద్ బిస్మిల్, అసఫ్ ఖుల్లాఖాన్, రోషన్ లాల్, రాజేంద్ర లహరికి మరణ శిక్ష పడింది. క్రమంగా హిందుస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్ తెరమరుగైంది.

**హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ (హెచ్ఎస్ఆర్ఏ)**

- కాకోరి కుట్ర కేసులో గైర్హాజరైన చంద్రశేఖర్ ఆజాద్ సోషలిస్ట్ సిద్ధాంతాలతో ప్రభావితుడై 1928లో ఢిల్లీ ఫిరోజ్ షా కోట్లా మైదానంలో హెచ్ఎస్ఆర్ఏను స్థాపించాడు. ఇండియాలో సోషలిస్ట్ రిపబ్లిక్‌ను స్థాపించడం ఇతని ఆశయం.

**శాండర్స్ హత్య**

- సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమం సందర్భంగా లాలా లజపతిరాయ్ మీద లాఠీచార్జి చేసి ఆయన మరణానికి కారకుడైన లాహోర్ అసిస్టెంట్ పోలీస్ సూపరింటెండెంట్ శాండర్స్‌ను హెచ్ఎస్ఆర్ఏ సభ్యులు భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, రాజ్‌గురు లాహోర్ రైల్వే స్టేషన్‌లో 1928, అక్టోబర్ 30న హతమార్చారు.

**లాహోర్ కుట్ర కేసు**

- శాండర్స్ హత్య తర్వాత హెచ్ఎస్ఆర్ఏ సభ్యులు ప్రవాసంలోకి వెళ్లిపోయారు. అయితే వారి ఆచూకీ కోసం పోలీసులు అమాయక ప్రజలను హింసిస్తూ ఉండటంతో ప్రభుత్వం దృష్టిని మళ్లించడానికి, భగత్‌సింగ్, బత్‌కేశ్వర్ దత్ 1929, ఏప్రిల్ 8న లాహోర్‌లో సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ మీద రెండు నాటు (పొగ) బాంబులు విసిరారు.
- అప్పటికి సరిగ్గా అసెంబ్లీ పబ్లిక్ సేఫ్టీ బిల్‌ను, ట్రేడ్ డిస్‌ప్యూట్స్ బిల్‌ను గురించి చర్చిస్తోంది. వీరు పట్టుబడి అరెస్ట్ అయ్యారు.

**జతిన్‌దాస్ ఆత్మార్పణ**

- జైలులో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నందుకు నిర్బంధించిన వారిని సాధారణ నేరస్థుల మాదిరిగా కాకుండా రాజకీయ నేరస్థుల మాదిరిగా చూడాలని కోరుతూ నిరాహార దీక్షలు చేశారు.
- 64 రోజుల నిరాహార దీక్ష తర్వాత జతిన్‌దాస్ 1929, సెప్టెంబర 29న అమరుడయ్యాడు.

**భగత్‌సింగ్‌కు మరణ శిక్ష**

- లాహోర్ కుట్ర కేసుకు సంబంధించి భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుకు 1931, మార్చి 23న లాహోర్‌లో మరణశిక్ష అమలు చేశారు.

**చంద్రశేఖర్ ఆజాద్ మరణం**

- కాకోరి కుట్ర కేసులో, లాహోర్ కుట్ర కేసులోనూ నిందితుడిగా ఉండి తప్పించుకున్న చంద్రశేఖర్ ఆజాద్, యశ్‌పాల్‌తో కలిసి లార్డ్ ఇర్విన్ ప్రయాణించే రైలును పేల్చివేయాలని విఫలయత్నం చేశాడు.
- 1931, ఫిబ్రవరి 27న అలహాబాద్‌లోని ఆల్ఫ్రెడ్ పార్క్ వద్ద పోలీసులు చుట్టుముట్టినప్పుడు విరోచితంగా పోరాడి వీరమరణం పొందాడు.

**ఇండియన్ రిపబ్లికన్ ఆర్మీ**

- బెంగాల్ ఇండియన్ రిపబ్లికన్ ఆర్మీ లేదా హిందుస్థాన్ రిపబ్లికన్ ఆర్మీ స్థాపకుడు సూర్య సేన్. జాతీయ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా చేరి 'మాస్టర్ దా' అని పిలిపించుకున్నాడు.
- సూర్యసేన్ చిట్టగాంగ్ ఆయుధాగారాన్ని దోచుకుని పట్టుబడి 1933లో ఉరిశిక్షకు గురయ్యాడు.

**ఇతర విప్లవ కారులు**

- 1931 డిసెంబర్‌లో ఇద్దరు బాలికలు కొమిల్లా (బెంగాల్) జిల్లా జడ్జిని కాల్చి చంపారు.
- కలకత్తా విశ్వవిద్యాలయ పట్టభద్రురాలైన బినా దాస్ స్నాతకోత్సవ సమయంలో పట్టా పుచ్చుకుంటూ బెంగాల్ గవర్నర్‌ను కాల్చి చంపింది.
- 1932లో ప్రీతి లత వడయార్ అనే విప్లవకారిణి చిట్టగాంగ్‌లోని రైల్వే ఇన్‌స్టిట్యూట్‌పై దాడి చేసి పోలీసులకు చిక్కకుండా ఆత్మహత్య చేసుకుంది.
- 1933 తర్వాత విప్లవోద్యమం బలహీనపడింది. విప్లవ భావాలు కలవారు క్రమంగా వామపక్ష పార్టీల్లో చేరిపోయారు.

**జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్**

## విద్య, ఉద్యోగ సమాచారం

### రైట్స్ లిమిటెడ్‌లో...

**రైట్స్ లిమిటెడ్‌లో ఇంజినీర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 15
- **పోస్టులు:** గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రైయినీ
- **విభాగాలు:** మెకానికల్ ఇంజినీరింగ్, ఐటీ
- **అర్హతలు:** పోస్టును బట్టి సంబంధిత విభాగంలో బీఈ/బీటెక్ ఉత్తీర్ణతతోపాటు గేట్–2024 స్కోర్ తప్పనిసరి
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** సెప్టెంబర్ 24
- **వెబ్‌సైట్:** https://www.rites.com

### ఉప్పల్ కేవీలో...

**హైదరాబాద్ ఉప్పల్‌లోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ నంబర్ -1లో పార్ట్‌టైం/కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింద పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **పోస్టులు:** టీజీటీ (ఇంగ్లిష్, సోషల్ స్టడీస్, మ్యాథ్స్), ఎడ్యుకేషనల్ కౌన్సెలర్
- **అర్హతలు,** ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **ఇంటర్వ్యూ తేదీ:** సెప్టెంబర్ 18
- **రిజిస్ట్రేషన్** సెప్టెంబర్ 18న ఉదయం 9– 10 గంటల మధ్య చేసుకోవాలి.
- **వెబ్‌సైట్:** https://no1uppal.kvs.ac.in

### నేషనల్ హైవేస్‌లో...

**నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియాలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 5
- **పోస్టులు:** జాయింట్ అడ్వైజర్, అసిస్టెంట్ అడ్వైజర్
- **విభాగాలు:** ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్, జీఐఎస్, సొల్యూషన్ ఆర్కిటెక్చర్, ట్రెయినింగ్ సపోర్ట్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 10
- **వెబ్‌సైట్:**www.nhai.gov.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- గ్రూప్స్: ఉద్యమ చరిత్ర, పాలిటీ బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# హంగేరియన్ గ్రాండ్ ప్రిక్స్ 2024 విజేత ఎవరు?

పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

**సెప్టెంబర్ 10 తరువాయి**

13. వింగ్స్ టు అవర్ హోప్స్, వాల్యూమ్1 పుస్తకం విడుదలైంది. అయితే అందులో ఎవరి ముఖ్యమైన ప్రసంగాల సంకలనం చేశారు?
 1) అమిత్ షా 2) ద్రౌపది ముర్ము
 3) నరేంద్ర మోదీ
 4) అటల్ బిహారీ వాజ్‌పేయి
14. జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా శాస్త్రవేత్తలు ఏ రాష్ట్రంలోని సముద్ర తీరంలో కొత్త జాతి డాగ్ ఫిష్ షార్క్‌ను కనుగొన్నారు?
 1) కేరళ 2) తమిళనాడు
 3) కర్ణాటక 4) అసోం
15. ప్రపంచంలోని 10 అతిపెద్ద బొగ్గు గనుల్లో గెవ్రా, కుస్ముండా బొగ్గు గనులు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
 1) జార్ఖండ్ 2) అసోం
 3) మధ్యప్రదేశ్ 4) ఛత్తీస్‌గఢ్

| జవాబులు | | |
|---|---|---|
| 13.2 | 14.1 | 15.4 |




1. ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వం 1935 నాటి ముస్లిం వివాహాలు, విడాకుల నమోదు చట్టాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది?
 1) అసోం 2) సిక్కిం
 3) గుజరాత్ 4) ఉత్తరాఖండ్
2. రాష్ట్రంలో ఉన్న కార్మికులకు శ్రామిక్ బసేరా–స్కీం 2024 పథకం ద్వారా తాత్కాలిక గృహ సౌకర్యాలను అందించనున్నట్లు ప్రకటించిన రాష్ట్రం?
 1) బీహార్ 2) పశ్చిమబెంగాల్
 3) ఒడిశా 4) గుజరాత్
3. భారతదేశం మొదటి హెచ్125 హెలికాప్టర్ తయారుచేయడానికి ఎయిర్‌బస్‌తో చేతులు కలిపిన భారతదేశ స్వదేశీ సంస్థ?
 1) హిందుస్థానీ ఏరోనాటిక్స్ లిమిటెడ్
 2) టాటా గ్రూప్
 3) అదానీ ఏరోనాటిక్స్
 4) భారత్ డైనమిక్ లిమిటెడ్
4. ఇటీవల విడుదల చేసిన పవర్ విత్ ఇన్ ది లీడర్ షిప్ లెగసీ ఆఫ్ నరేంద్ర మోదీ అనే పుస్తకాన్ని రచించిన వారు?
 1) డా. బాలసుబ్రహ్మణ్యం
 2) డా. అంకుష్ పటేల్
 3) డా. భరద్వాజ్ కృష్ణ
 4) డా. అద్వైత్ ప్రసాద్
5. భారత పురుషుల ఫుట్‌బాల్ జట్టుకు కొత్త ప్రధాన కోచ్‌గా నియమితులైన మనోలో మార్క్వెజ్ ఏ దేశానికి చెందినవారు?
 1) ఇటలీ 2) జర్మనీ
 3) స్పెయిన్ 4) స్వీడన్
6. ప్రపంచ వారసత్వ కమిటీ 46వ సమావేశాన్ని ప్రధాని మోదీ ఇటీవల ఎక్కడ ప్రారంభించారు?
 1) ముంబై 2) న్యూఢిల్లీ
 3) బెంగళూరు 4) హైదరాబాద్
7. ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ టెన్నిస్ హాల్ ఆఫ్ ఫేంలోకి ప్రవేశించిన మొదటి ఆసియా వ్యక్తిగా రికార్డు సృష్టించిన ప్రముఖ క్రీడాకారుడు ?
 1) Rohan Bhupana
 2) Pullela Gopichand
 3) Sairaj Satwik
 4) Leander Pace
8. ప్రముఖ మోటార్ సైకిల్ రేసింగ్ కంపెనీ మోటో జీపీటీఎంకు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులైన భారత క్రికెటర్ ఎవరు?
 1) సూర్య కుమార్ యాదవ్
 2) శిఖర్ ధావన్
 3) రోహిత్ శర్మ
 4) విరాట్ కోహ్లీ
9. భారత క్రికెట్ పురుషుల టీ20 జట్టుకు నూతన కెప్టెన్‌గా బీసీసీఐ కింది వారిలో ఎవరిని నియమించింది?
 1) హార్దిక్ పాండ్య
 2) జాస్ప్రీత్ బుమ్రా
 3) సూర్యకుమార్ యాదవ్
 4) రోహిత్ శర్మ
10. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఇటీవల విడుదల చేసిన నివేదికలో దేశంలో బాల్య వివాహాల సంఖ్య భారీగా తగ్గినట్లుగా వెల్లడించిన సంస్థ?
 1) ఇండియన్ చైల్డ్ ప్రొటెక్షన్
 2) ఇండియన్ గర్ల్స్ చైల్డ్ ప్రొటెక్షన్
 3) ఇండియన్ ఉమెన్స్ ప్రొటెక్షన్
 4) ఇండియన్ మ్యారేజ్ ప్రొటెక్షన్
11. ప్రపంచంలోని తొలిసారి హైడ్రోజన్‌తో నడిచే ప్రయాణికుల నౌకను 2024, జూలై 19న ప్రారంభించిన దేశం?
 1) అమెరికా 2) జపాన్
 3) ఇండియా 4) ఆస్ట్రేలియా
12. అంతర్జాతీయ ఆస్ట్రోనాటికల్ ఫెడరేషన్ ఇటీవల ఏ దేశానికి చెందిన అంతరిక్ష సంస్థకి ఇంటర్నేషనల్ స్పేస్ అవార్డును ప్రకటించింది?
 1) నాసా 2) ఇస్రో
 3) జాక్సా 4) ఈఎస్ఏ
13. భూమికి, చంద్రుడికి మధ్య నెట్వర్క్ పెంచేలా, అంతరిక్ష ప్రయాణాన్ని సులభతరం చేసే దిశగా ఇటీవల ఏ దేశం కమ్యూనికేషన్ సూపర్‌హైవే పేరుతో రోడ్ మ్యాప్ ప్రకటించింది?
 1) అమెరికా 2) చైనా
 3) రష్యా 4) ఇజ్రాయెల్
14. దివంగత కేరళ ముఖ్యమంత్రి జ్ఞాపకార్థం అందించే ఊమెన్ చాందీ పబ్లిక్ సర్వెంట్ మొట్టమొదటి అవార్డు కింది వారిలో ఎవరికి అందించారు?
 1) మోదీ
 2) సోనియా గాంధీ
 3) వెంకయ్య నాయుడు
 4) రాహుల్ గాంధీ
15. 2024–25 ఆర్థిక సంవత్సరానికి నిర్మలా సీతారామన్ ఎన్నోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు?
 1) 10 2) 9 3) 8 4) 7
16. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ భారతదేశంలో మొదటి విదేశీ జన్ ఔషధ కేంద్రాన్ని ఏ దేశంలో ప్రారంభించారు?
 1) వియత్నాం 2) ఇండొనేషియా
 3) మారిషస్ 4) మలేషియా
17. యువకులకు ఉద్యోగ శిక్షణ, స్టైఫండ్‌లను అందించడానికి ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వం లడ్కీ, బెహెన్ యోజనను ప్రారంభించింది?
 1) కేరళ 2) మహారాష్ట్ర
 3) తెలంగాణ 4) కర్ణాటక
18. యూరోపియన్ పార్లమెంట్ అధ్యక్షుడిగా ఎవరు తిరిగి ఎన్నికయ్యారు?
 1) Enjekica Nibler
 2) Manfred Webar
 3) Rabarta Methosela
 4) Markas Fherber
19. వరల్డ్ జూనియర్ స్క్వాష్ చాంపియన్‌షిప్ 2024లో కాంస్య పతకాన్ని గెలుచుకున్న భారతీయ ఆటగాడు ఎవరు?
 1) సౌరవ్ భావ్
 2) మొహమ్మద్ జకారియా
 3) కుష్ కుమార్ 4) అనాహత్ సింఘ్
20. ఇటీవల వార్తల్లో కనిపిస్తున్న ఆపరేషన్ నన్హే ఫరిస్తే ఏ సంస్థకు సంబంధించింది?
 1) డీఆర్‌డీవో
 2) రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్
 3) ఇస్రో
 4) ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్ మినిస్ట్రీ ఆర్గనైజేషన్
21. 10వ ఆఫ్రికన్ దేశంగా యూఎన్ వాటర్ కాన్ఫరెన్స్‌లో ఏ దేశం చేరింది?
 1) నైజీరియా 2) ఐవరీ కోస్ట్
 3) బుర్కినా ఫాసో 4) కెన్యా
22. స్విస్ ఓపెన్ 2024 పురుషుల సింగిల్స్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
 1) Carols Alcaraz
 2) Matteo Berrettini
 3) Janik Sinner
 4) Sumit Nagal
23. న్యూ కాజిత్ వ్యాధి కేసు తర్వాత ఇటీవల ఏ దేశం జంతు ఆరోగ్య అత్యవసర పరిస్థితిని ప్రకటించింది?
 1) పెరూ 2) బ్రెజిల్
 3) చిలీ 4) గయానా
24. ఇటీవల హంగేరియన్ గ్రాండ్ ప్రిక్స్ 2024 విజేత?
 1) Oscar Piastri
 2) Charles Leclere
 3) Carlos Sainz
 4) Kevin Manussen
25. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన కింద దేశంలోని అన్ని ప్రభుత్వ భవనాల్లో సౌరశక్తిని ఉపయోగించడం ఏ సంవత్సరం నాటికి తప్పనిసరి అవుతుంది?
 1) 2025 2) 2026
 3) 2027 4) 2028

| జవాబులు | | | |
|---|---|---|---|
| 1.1 | 2.4 | 3.2 | 4.1 |
| 5.3 | 6.2 | 7.4 | 8.2 |
| 9.3 | 10.1 | 11.1 | 12.2 |
| 13.2 | 14.4 | 15.4 | 16.3 |
| 17.2 | 18.3 | 19.1 | 20.2 |
| 21.2 | 22.2 | 23.2 | 24.1 |
| 25.1 | | | |

1. యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సెంటర్‌కు భారత్ ఎన్ని మిలియన్ డాలర్లను విరాళంగా ఇస్తుందని ఇటీవల ప్రధాని మోదీ ప్రకటించారు?
 1) 1 2) 2 3) 3 4) 4
2. 2024, జూలైలో కెప్టెన్ సుప్రీత సిటి కార్ప్స్ ఆఫ్ ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ నుంచి సియాచిన్ గ్లేసియర్ ఆపరేషన్‌లోకి మోహరించిన మొదటి మహిళా అధికారి అయ్యారు. ఆమె ఏ రాష్ట్రానికి చెందింది?
 1) తమిళనాడు 2) కర్ణాటక
 3) మహారాష్ట్ర 4) ఒడిశా
3. ఇటీవల ఒలింపిక్ బంగారు పతక విజేత అభినవ్ బింద్రాకు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ఒలింపిక్ ఆర్డర్‌ను ప్రదానం చేసింది. ఒలింపిక్ ఆర్డర్ ఏ సంవత్సరంలో స్థాపించారు?
 1) 1965 2) 1972
 3) 1975 4) 1978
4. కేవీఎస్ మణియన్ కింది ఏ బ్యాంకుకు మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా నియమితులయ్యారు?
 1) ఫెడరల్ బ్యాంక్
 2) ఐసీఐసీఐ బ్యాంక్
 3) హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్
 4) యాక్సిస్ బ్యాంక్
5. 2024, జూలైలో ఒడిశా ప్రభుత్వం బిజూ పట్నాయక్ స్పోర్ట్స్ అవార్డును ఏ విధంగా మార్చింది?
 1) Odisa Rajya Krida Samman
 2) Rajya Biju Odisa Award
 3) Odisa Parnaik Sport
 4) Rajya Khel Ratna Award
6. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ హ్యాకథాన్ ఏ నగరంలో ప్రారంభించారు?
 1) న్యూఢిల్లీ 2) బెంగళూరు
 3) హైదరాబాద్ 4) చెన్నై
7. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రపంచ వారసత్వ కమిటీ ఎన్నో ఎడిషన్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు?
 1) 44 2) 46
 3) 45 4) 50
8. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఏ సంస్థతో బీఐఎస్ స్టాండర్డైజేషన్ చైర్ ప్రొఫెసర్‌ని స్థాపించడానికి ఎంఓయూపై సంతకం చేసింది?
 1) ఐఐటీ గువాహటి
 2) ఐఐటీ ఢిల్లీ
 3) ఐఐఎస్‌సీ బెంగళూరు
 4) ఐఐటీ భువనేశ్వర్
9. పీడబ్ల్యూసీ ఇండియా చైర్‌పర్సన్‌గా రెండోసారి ఎవరు ఎన్నికయ్యారు?
 1) గౌరవ్ బెనర్జీ
 2) జితా ఆహిర్
 3) ప్రదీప్ సింగ్ ఖరోలా
 4) సంజీవ్ కృషన్
10. అంతర్జాతీయ టెన్నిస్ హాల్ ఆఫ్ ఫేమ్ ప్రవేశించిన ఇద్దరు భారత టెన్నిస్ ఆటగాళ్లు ?
 1) మహేశ్ భూపతి, విజయ్ అమృత్‌రాజ్
 2) లీయాండర్ పేస్, విజయ్ అమృత్‌రాజ్
 3) సానియా మీర్జా, రోహన్ బోపన్నా
 4) లియాండర్ పేస్, సానియా మీర్జా
11. 2024, జూలైలో యుకీ భాంబ్రీ, కింది వాటిలో ఏ క్రీడతో సంబంధం కలిగి ఉంది?
 1) బ్యాడ్మింటన్ 2) షూటింగ్
 3) వాలీబాల్ 4) టెన్నిస్
12. ప్రపంచ మెదడు దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూలై 22న జరుపుకొంటారు. ప్రపంచ మెదడు దినోత్సవం 2024 థీమ్ ?
 1) బ్రెయిన్ హెల్త్ అండ్ ప్రివెన్షన్
 2) బ్రెయిన్ హెల్త్ అండ్ డిజెబిలిటీ
 3) స్టాప్ మల్టిపుల్ స్లెరోసిస్
 4) బ్రెయిన్ హెల్త్ ఫర్ ఆల్

| జవాబులు | | | |
|---|---|---|---|
| 1.1 | 2.2 | 3.3 | 4.1 |
| 5.1 | 6.3 | 7.2 | 8.3 |
| 9.4 | 10.2 | 11.4 | 12.1 |


సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639


